తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
ఆదివారం 1-9-2024 పేజీలు : 8

# మల్లు రవిని కలిసిన నాయకులు



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జోగు లాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి.జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టి, మానిటరింగ్ సమావేశానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యుడు మల్లు రవిని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురించి మాట్లాడారు.



# జడివాన

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరు వర్షం**

**స్తంభించిన జన జీవనం**

**నిండి అలుగు పారిన చెరువులు, వాగులు**

**నీట మునిగిన పంటలు**

**జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో నిలిచిన రాకపోకలు**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 31:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. కుండపోతగా కురిసిన వానతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. చెరువులు, కుంటలు అలుగు పారగా, పంటలు నీట మునిగాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో చెక్ డ్యామ్‌లు, పలు చెరువులు అలుగులు పారుతున్నాయి. ఇంకో వాన కురిస్తే జిల్లాలోని అన్ని చెరువులు అలుగులు పారనున్నాయి. ఎడతెరిపి లేని వానతో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలను వరద ముంచెత్తుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పలు గ్రామాల వాగులు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జడ్చర్ల, దేవరకద్ర, నవాబ్‌పేట, సీసీకుంట మండలాల్లో భారీ వర్షం కురిసింది. జడ్చర్లలో కురిసిన వానకు వంద పడకల ఆస్పత్రిని వరదనీరు తాకింది. దవఖానాను లోతట్టులో నిర్మించడం వల్ల చుట్టూ భారీగా నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్ పరిసరాలలోని దుందుభీ వాగు ప్రవహిస్తోంది. కౌకుంట్ల మండలంలో భారీ వర్షం కురువగా వాగులు ప్రవహి స్తున్నాయి. మండల పరిధిలోని ఇస్రంపల్లి వాగు బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిపైకి ప్రయాణికులు వెళ్ళకుండా రెండువైపులా అధికారులు కంప వేయించారు. సీసీకుంట మండలం బండ్రవల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వానకు నవాబ్‌పేట మండలం-కొండుర్గు మండ లాల మధ్య వాగుపై నీరు ప్రవహి స్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. హన్వాడ మండలం గుడిమల్కాపూర్ పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రైతులు తాడు సాయంతో వాగు దాటి పొలాలకు వెళ్ళాల్సి వచ్చింది. మరో రెండ్రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇప్పటికే మహబూబ్‌నగర్‌ను పింక్ అలర్ట్‌గా ప్రకటించడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చెరువులు జలకళను సంతరించుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సన్మానం

**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జెడ్పీ మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్



పార్టీ గద్వాల ఇంచార్జ్ సరిత తిరుపతయ్యకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నందు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కర్నూల్ ఎంపీ నాగరాజుపుష్పగుచ్చాం ఇ చ్చిశాలు వాకప్పిఘనంగాసత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నరహరి గౌడ్ మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.కోటేష్ రంజిత్ కొండపల్లి ఈశ్వర్ జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ ఎల్లప్ప నర్సింహులు నారాయణ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల ప్రగతికై కృషి చేయాలి

**మండల నోడల్ అధికారి**

**డాక్టర్ ప్రభు దయాల్**



**అక్షర విజేత/భద్రాద్రి, కొత్తగూడెం బ్యూరో:** విద్యార్థుల ప్రగతికై ఉపాధ్యా యులు చిత్తశుద్ధితో కృషి చేయాలని మండల నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొన్నారు. శనివారం రామ వరం స్కూల్ కాంప్లెక్స్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి ప్రభుదయాల్ ఆయా పాఠశాలల రిపోర్టులను పరిశీలించి విశ్లేషించారు. ఎఫ్ఆర్ఎస్ ఎల్ఐపి ఏండి ఏంలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతికై కృషి చేయాలన్నారు. నమూనా పాఠ్య బోధనను స్వయంగా నోడల్ ఆఫీసర్ పాఠాన్ని బోధించి బోధనా మెళకువలను ఉపాధ్యాయులకు విశ్లేషించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో పంజా విసరనున్న హైడ్రా

**నాలుగు దిక్కుల కబ్జా కోరల్లో ప్రభుత్వ దవాఖాన - అందరిదీ అదే దారి అన్నీ తెలిసి కన్నెత్తి చూడని యంత్రాంగం**

**ఓతాజా మాజీ ప్రజా ప్రతినిధి భాగస్వామ్య వ్యాపారం - ఐదు కోట్ల నుండి 6 కోట్ల మేర వెంచర్ గ్రీన్ బెల్టులు వదల లేదా**

**అక్షర విజేత,రియల్ ఎస్టేట్ కబ్జాలపై ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై"ప్రత్యేక కథనం**



**అక్షర విజేత నేలకొండపల్లి :** పాలేరు .నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల కేంద్రం తో పాటు వెలిసిన రియల్ ఎస్టేట్ సంస్థ లు నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా గ్రీన్ బెల్ట్ ల ఎగవేత సేకరించినస్థలాలను దర్జాగా వ్యాపారం చేసుకుంటూ రిజిస్ట్రేషన్లపర్వం కొనసాగటం మరియు డ్రైనేజీ వ్యవస్థ కు ఉపయోగించే కాలువను సైతం కబ్జా చేసి దర్జాగా కాంప్లెక్స్ నిర్మాణం పార్కింగ్ స్థలానికి వదలాల్సిన స్థలం లేకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే నేలకొండపల్లి రోడ్డుపై నిలిచిపోతున్న వాహనాలు ట్రాఫిక్ అంతరాలు వెరసి నేలకొండపల్లి మండల కేంద్రంలో నిత్యం దర్శనమిస్తుంటాయనే ఆరోపణలు ఉన్నాయి. అక్షర విజేత, సేకరించిన సమాచారం మేరకు నేలకొండపల్లి బస్టాండ్ సమీపంలోని ఓ చర్చి వద్ద ఎదురుగా గ్రీన్ బెల్ట్ స్థలాన్ని కోట్ల కేటాయించినప్పటికీ కొందరు ఆక్రమించి న వ్యవహారంపై 2022 సంవత్సరంలో నేలకొండపల్లి గ్రామానికి చెందిన పసుమర్తి శ్రీనివాస్ అప్పటి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన నాటి కలెక్టర్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి పుల్లారావును విచారణకు ఆదేశించగా పరిశీలించిన డిపిఓ వాస్తవమేనని తేల్చి గ్రీన్ బెల్ట్ స్థలంగా పంచాయతీ సిబ్బందితో బోర్డును ఏర్పాటు చేయటం జరిగింది . అవినీతికి అలవాటు పడిన పంచాయతీ రాజ్ రెవిన్యూ అధికారులు అవేమీ పట్టించుకోకుండా ముగ్గురు చేతులు మారిన గాని స్పందించకపోవడం విశేషం, పైగా పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసిన బోర్డును సైతం తీసివేసిన దుస్థితి. ఈ విచారణ సందర్భంగా మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు సైతం గ్రామ పంచాయతీకి తీసిన గ్రీన్ బెల్ట్ జోను డిపిఓ కు వివరించడం జరిగింది. నేలకొండపల్లి -ఖమ్మం రోడ్ లోని బి.వి.ఆర్ కాంప్లెక్స్ కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్మాణం చేస్తున్నారని అప్పటి గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు కాంప్లెక్స్ యజమాని పై ఫిర్యాదులు చేసిన నేపథ్యం ఉన్నదని తెలుస్తోంది. కానీ ఫిర్యాదు ఇచ్చింది మొదలు మంతనాలు సాగించి పాలక వర్గంలోని కొందరు షాపులను 9 రూపాయలకు చేజిక్కించుకున్నట్లుగా ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ప్రస్తుత మార్కెట్ వాల్యూ ప్రకారం 15 కోట్ల మేర ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి సెల్లార్ షాపులను నిర్మాణం చేసినట్లు ఇప్పటికీ అధికారులకు తెలిసినప్పటికీ దిశగా చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఖమ్మం- కోదాడ రోడ్డుపై కాంప్లెక్స్ముందు పార్కింగ్ స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ అంతరాయం జరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఓ వెంచర్ నిర్వాహకులు సీసీ రోడ్లు నిర్మించకుండా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయకుండా గ్రీన్ బెల్ట్ కు స్థలం వదలకుండా వెంచర్ పనులు చేస్తూ ప్లాట్లు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు నాటి పంచాయతీ పాలకవర్గం సభ్యులు జిల్లా కలెక్టర్కు పంచాయతీరాజ్ అధికా రులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారులు నామమాత్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ వెంచర్ నిర్వాహకుడు తక్కువగా గ్రీన్ బెల్ట్ స్థలమును వదిలి ఎటువంటి ఇంటి పర్మిషన్లు లేకుండా నిర్మాణాలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా ఓ వ్యక్తి ఓ రాజకీయ పార్టీకి చెందిన కార్యాలయం పక్కన వీడియోస్ క్వా ర్టర్ సైతం దర్జాగా కబ్జా చేసి 100 గజాలు మాత్రమే రికార్డులలో ఉండేటట్లు పావులు కదిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు వ్యక్తి మరో రెండు చోట్ల కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. కాగా ప్రజా అవసరాల కోసం వైద్య సేవలను అందించే మండల ప్రభుత్వ దవాఖాన సైతం నాలుగు వైపులా కబ్జా కోరల్లో చిక్కుకొని మౌనంగా

**రోదించడం రోత పుట్టిస్తున్నట్లు పలువురు** స్థానికులతో పాటు సైతంఆరోపిస్తున్నారు. పంజావిసరనున్న "హైడ్రా.".? కాగా తెలంగాణ రాష్ట్ర రాజధాని లో అక్రమ నిర్మాణాలు కబ్జాలకు పాల్పడిన సంస్థలపై వ్యక్తులపై హైడ్రా చర్యలు తీసుకుంటుండగా నియోజకవర్గంలోని కబ్జారాయుళ్ల పాలేరు నేలకొండపల్లి వెన్నులో వణుకు పుట్టిస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమమని తెలిసిఎదైనా చర్యలు చేద్దామంటే.. ఇన్నేళ్లు దర్జాను అనుభవించిన కబ్జారాయుల్లు ఎక్కడ చులకన అమ్ముతామోనని క్షణక్షణం భయం గుప్పెట్లో గడుపుతుండగా కొందరు అందరివి పోతే మాది పోతుంది అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. సమగ్ర సమాచారంతో.. రేపటి వార్త కథనంలో ఓ మాజీ ప్రజా ప్రతినిధి వ్యాపార ముసుగు..? గ్రీన్ బెల్ట్ 2..? అక్రమాలపర్వంపై... మరిన్ని కూసుమంచి వెంచర్లో జరిగిన అవినీతిపై వార్తా కథనం. వ్రాయటం జరిగినది..

## వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్సై సంతోష్,సీఐ సంజీవ్, ప్రజలకు పలు సూచనలు



అక్షర విజేత నేలకొండపల్లి : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేలకొండపల్లి లో వినాయక మండపాల నిర్వాహ కులు, రాజకీయ నాయకులకు కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పలు సూచనలు చేశారు. గణేష్ మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి..బి నిమజ్జన సమయంలో డిజేలకు అనుమతిలేదుప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి. ఉత్సవాల సందర్భంగా అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి.మైక్ పర్మీషన్ కచ్చితంగా తీసుకోవాలిగణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ చేయడం కానీ, ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి తెలిపారు.

## గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువులా తలపిస్తున్న ఆర్ అండ్‌బి రోడ్డు

**పరిష్కారం చూపాలని గ్రామ యువకుల వేడ్కోలు**



**అక్షర విజేత ముదిగొండ :-** గత పాలకులు నిర్లక్ష్యం వల్ల ఆర్ అండ్ బి రోడ్డు మీద న్యూ లక్ష్మీ పురం గ్రామం నడిబొడ్డున ఉన్న ముత్యా లమ్మ గుడి ముందు ఘోరంగా నీళ్లు నిలబడిఉండి కాలవ లాప్రవహిస్తున్నాయి. ముత్యా లమ్మ తల్లి గుడిమీదుగా వెంకటగిరి టు జగ్గయ్యపేట వెళ్లే రహదారి నిత్యం వందలాది తిరిగే వాహనాలు ముత్యాలమ్మ తల్లి గర్భగుడిలో నీళ్లు చిమ్మించి కొడుతున్నాయి గత ప్రభుత్వం తప్పుని ఇప్పుడున్న ప్రభుత్వం అయినా ఈ రహదారి మీద దృష్టి పెట్టి తక్షణమే ఆర్ అండ్ బి అధికారులను పంపించి దీనికి పరిష్కారం చూపాల్సిందిగా లక్ష్మీపురం గ్రామ యువకులు డిమాండ్ చేస్తున్నాము దీనిని డిప్యూటీ సీఎం బట్టి కూడా దృష్టిలో పెట్టుకొని 300 మీటర్ల వరకు సిసి రోడ్ పోస్తే దీనికి పరిష్కారం మార్గం దొరుకుతుంది ఇప్పుడున్న పాలకులు తక్షణమే దీనికి పరిష్కార మార్గం చూపించాలని లక్ష్మి పురం యువకులు మాజీ వార్డ్ మెంబర్ సయ్యద్ రఫీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గండు సురేష్ యాదవ్ యువ నాయకులు అల్లాడి ప్రసాద్ మాజీ వార్డ్ నెంబర్ వాకధాని నరసరావు యువకులు కోరుతున్నారు.

# నేడు హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంతి

**-ఎం రామ్ ప్రదీప్ విశ్లేషకులు**



**అక్షర విజేత ముదిగొండ :-**భారత దేశంలో అనేక ప్రాచీన కళలు ఉన్నాయి. వీటిల్లో కొన్నింటికి ఆదరణ లభిస్తుంది. మరికొన్ని కనుమరుగు అయిపోయాయి. సినిమాలు రాకముందు హరికథ, బుర్ర కథ వంటి వాటికి మంచి ఆదరణ లభించింది.మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు మరియు ఆంధ్రతో సహా అనేక రాష్ట్రాల్లో భక్తి మరియు వినోదాన్ని పెంపొందించడానికి ఒక మాధ్యమంగా హరికథ రూపంలో సంప్రదాయ మతపరమైన ప్రసంగాలు వాడుకలో ఉన్నాయి. ప్రతి ఒక్కటి విభిన్న ఆకృతిని కలిగి ఉంది మరియు వారందరికీ కథ చెప్పడం, సంగీతం అందించడం మొదలైన వాటికి ఒకటి కంటే ఎక్కువ మంది కళాకారులు ఉన్నారు. నారాయణ దాస్ వేద కాలం నాటి హరికథ యొక్క కళారూపాన్ని అభిప్రాయపడ్డారు. ఋగ్వేదంలో హరికథకు సంబంధించిన ప్రస్తావనలు ఉన్నాయి. ఈ హరికథలు యజ్ఞాల ప్రదర్శన సమయంలో పలువురు కళాకారుల ప్రదర్శనను కలిగి ఉన్నాయి.పంతొమ్మిదవ శతాబ్దపు చివరి నాటి విజయనగరం సాహిత్య మరియు కళాత్మక ప్రతిభకు స్వర్గధామం మరియు - పునరుజ్జీవనోద్యమ సాహిత్యం నుండి ఒక పదబంధాన్ని అరువు తెచ్చుకోవడం - మేధో పుంజుకునే స్థితిలో ఉంది. అభివృద్ధి చెందుతున్న కళాకారుడి ఆత్మలోని మ్యూజెస్ కోసం ఇది సరైన వాతావరణం, రెక్కలు విరజిమ్మడం మరియు అతని పనిలో వ్యక్తీకరణను కనుగొనడం. దుర్వాసుల సూర్యనారాయణ సోమయాజులు, కలిగొట్ల కామరాజు, మొహబత్ ఖాన్, పప్పు వెంకన్న, వీణా వెంకటరమణ దాసు వంటి మహాను భావుల సాంగత్యంలోనే నారాయణదాసు సహజు సిద్ధమైన కళానైపుణ్యం వికసించింది .దాసుగారికి పూర్వం హరికథని కూర్చొని పురాణకాలక్షేపం లాగా చెప్పేవారు. హరికథాభాగవతార్ కూర్చొని వుండేవాడు. రాగధోరణిలో కథ చెబుతూ, మధ్య మధ్య పూర్వుల కీర్తనలను పాడి వినిపించేవారు. భగవంతుని కథ కదా, అందుకని మధ్యలో పిట్టకథలు, హాస్యం వుండేది కాదు. ఆ రోజులలో హరికథకి పోయేవారిలో కథ కోసం పోయేవారు సగంమంది, సంగీతం కోసం పోయేవారు సగంమంది.దాసుగారు యీ పద్ధతిని జనరంజకం చేశారు. ఆకర్షణీయమైన వేషం ధరించి, నిలబడి కథ చెప్పేవారు. కథ చెప్పడంలో పిట్టకథలని, హాస్యాన్ని ప్రవేశపెట్టారు. తాళానికి, భావానికి అనుకూలంగా నాట్యం చేసేవారు. భక్తి, సంగీతం, నాట్యం, హాస్యం యిన్ని కలగలిపి సర్వజనరంజకంగా కథ చెప్పే విధానాన్ని తయారు చేశారు. ఎవరో రాసినవి కాకుండా స్వయంగా హరికథలు రాసుకొని చెప్పారు. ఎంతోమందికి జీవనోపాధి కలిగించే విధంగా హరికథ స్వరూపాన్ని మార్చారు.ఆదిభట్ల నారాయణదాసుగారి కంటే ముందే హరికథా సంప్రదాయం వుంది. కుప్పుస్వామినాయుడు అనే ఆయన హరికథ చెబుతుంటే విని, దాసుగారు ప్రేరణ పొంది స్వతంత్రజీవనానికి యిదే మంచిమార్గమని హరికథలు చెప్పడానికి పూనుకున్నారు. దాసుగారు కథలు చెప్పడం ప్రారంభించటానికి ముందే హరికథలు అచ్చు కూడా అయ్యాయి. ధూళిపాళ కృష్ణయ్య అనే కవి రాసిన హరికథలు, యక్షగానాలు నుండి కొన్ని కీర్తనలను స్వీకరించాను అని దాసుగారే స్వీయచరిత్రలో చెప్పారు. తమిళనాడులో, మహారాష్ట్రలో ఎప్పటి నుండో హరికథా పద్ధతి వుంది.ఆయన 1864ఆగష్టు 31న జన్మించారు. బహుముఖ ప్రజ్ఞాశీలిగా పేరు పొందారు.1945జనవరి 2న తుదిశ్వాస విడిచారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కుస్తున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈనెల 4వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ గ్రామ పరిధిలోని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని చెప్పారు. ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా అధికారులందరూ సమైక్యంగా పని చేసి ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. జిల్లాకు నాలుగు రోజుల పాటు భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసినట్లు వివరించారు. ఇందుకోసం ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ తో పాటు 24 గంటలు పర్యవేక్షణ నిమిత్తం సిబ్బందిని విధులకు కేటాయించినట్లు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో 08744-241950 నెంబర్ అందుబాటులో ఉంటుందని నిరంతరం సమాచార నిమిత్తం 18 మంది సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సిబ్బంది నాలుగో తేదీ సాయంత్రం వరకు నిరంతరం అందుబాటులో సేవలందిస్తారని తెలిపారు.

## తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వం

# నమోదు కార్యక్రమం విజయంతం చేయండి

### -ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గోపగాని శంకరరావు -టీజెఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్‌గా సర్దార్ హుస్సేన్



**అక్షర విజేత ఖమ్మం:**-తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయంతం చేయాలని టీ జె ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గోపగానిశంకరరావుపిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో టీజెఎస్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గొపగాని శంకర్రావునివాసంలో ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగాశంకర్రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 న జరిగే రాష్ట్ర పార్టీ ప్లీనరీ జిల్లా పార్టీ ప్లినరి లోపు సభ్యత్వ నమోదు గ్రామ మండల శాఖ పూర్తి చేయాలని అన్నారు. టీజెఎస్ పార్టీ నిర్మాణానికి నిర్మాణానికై ఖమ్మం జిల్లా పార్టీ కోఆర్డినేటర్ గా షేక్ సర్దార్ ని నియమించారు. మరియు నియోజకవర్గాలకి కో-ఆర్డినేటర్ లను నియమించారు. ఖమ్మం నియోజకవర్గం కోర్డినేటర్లు గా బెల్లంకొండ నాగేశ్వరరావు - జంగిపల్లి రవి వైరా నియోజకవర్గం కోర్డినేటర్ గా బట్టు రాజేందర్ నాయక్ మధిర ఇంచార్జి గా సర్దార్ హుస్సేన్ పాలేరు నియోజకవర్గం కో-ఆర్డినేటర్లు గా దుర్గేష్ -ఖాసీం సత్తుపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ గా వడ్డెబోయిన బాబు లను నియమించారు. తెలంగాణ జన సమితి జిల్లాకో-ఆర్డినేటర్ గా మధిరకు చెందిన షేక్ సర్దార్ హుస్సేన్ ని నియమించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ ప్రతి మండల గ్రామంలో శాఖ లు ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

### అధ్యక్షులుగా కె.వి.రంగా కిరణ్ - ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** వినాయక చవితి ఉత్సవాలలోభాగంగాశనివారం గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. సందర్భంగా ప్రత్యేక కమిటీని వేశారు .కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కె.వి.రంగా కిరణ్, గౌరవ అధ్యక్షుడిగా కంచర్ల చంద్రశేఖర్, వందనపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్. ఉపాధ్యక్షులుగా ఎర్ర కామేష్, లక్ష్మణ్, కూర శ్రీధర్,గొడుగు శ్రీధర్, కాసుల వెంకట్ ను నియమించారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి సెప్టెంబర్ 17న నిమజ్జనం, గణేష్ మండపాలు నిర్వహించే కమిటీ సభ్యులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచిత కరెంటు సౌకర్యం గవర్నమెంట్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. గణేష్ మండపాలు నిర్వాహకులు వాళ్ళ పేర్లతో ఒక బ్యానర్ మండపంలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెరుగు చింతేశ్వరరావు, యాకయ్య, విజయలక్ష్మి, సుజాత, సీత, గడిదేసి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### జంగా బీచుపల్లి యాదవ్



**అక్షర విజేత చిన్నంబావి:** చిన్నంబావి మండల, వివిధ గ్రామల ప్రజలకు ముఖ్య గమనిక వర్షాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని కురిసే వర్షాల పట్ల ప్రజలు మరియు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగ కుండా ప్రజలకు అధికారులు సూచనలు ఇవ్వాలని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్ సూచించారు.నది తీర ప్రాంతాల ప్రజలు మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు రేపు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినందున చిన్నంబావి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ గ్రామాలలో వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు (రైతువేదిక, స్కూల్ )వెళ్లాలనీ సూచించారు. చెరువులు కుంటలు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలి అని వారు తెలియజేశారు. మరి ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచోట జాగ్రత్త వహించాలని కోరారు అలాగే ముఖ్య అవసరాలు ఉంటేనే బయటకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. జంగా బీచుపల్లి యాదవ్కొప్పునూర్ మాజీ సర్పంచ్చిన్నంబావి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## వ్యాపారదారులకు లైసెన్స్ అందజేసిన మేయర్



**అక్షర విజేత ఖమ్మం :-** ఆహార ఉత్పత్తిదారులకు ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ పాల్గొని ఆహార ఉత్పత్తి దారులకు లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆహార ఉత్పత్తిల తయారీ, విక్రయం, పలు వ్యాపారాలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎఫ్ ఎస్ఏ ఐ రిజిస్ట్రేషన్ వేసుకుని లైసెన్సులను పొందాలన్నారు. వ్యాపార దారులు ఈ నియమాన్ని బంధాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ నితీష్ వి పాటిల్ అక్షర విజేత కొత్తగూడెం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాతావరణ శాఖ సమాచారం ప్రకారం 31-08-24 శనివారం నుండి బుధవారం04- 09 -24 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ మరియు గ్రామ పరిధి లోని. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని. జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.

## జిల్లా షెడ్యూల్ కులాల తెగల విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం



**అక్షర విజేత/గద్వాల టౌన్ :** అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఈ సమావేశంలో నియోజకవర్గంలోని షెడ్యూల్ కులాల పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లురవి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్,జిల్లా మానిటరింగ్ సభ్యులు,జిల్లా షెడ్యూల్ కులాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకులే గురుకుల బాలికల కళ్ళల్లో కారం కొట్టిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మాదిగ సంక్షేమసంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు**



**అక్షర విజేత పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల లోని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు .మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రములోని. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల.పరిధిలోని పాల మాకుల గురుకుల పాఠశాలబాలికలు అన్న బాగాలేదు అన్నందుకు గురుకుల పాఠశాల బాలికల కళ్ళల్లో కారం.కొట్టిన సిబ్బంది బాల బాలికలపై విచక్షణ రహితం.గ ప్రవర్తించిన సిబ్బందిని విధుల నుండి పూర్తిగా రిమువ్ చేయాలని. చిన్న పిల్లలపై అమానుషంగా ప్రవర్తించిన వారిని ఉపేక్షించ కోడదని వారినీ కఠినముగా శిక్ష పడేలా ప్రభుత్వము వారు చేయాలని, గురుకుల పాఠశాలలో నీటి సమస్య కోడా వుందని సిబ్బందికి చెప్పినా, టెన్త్ పరీక్షల్లో ఫెయిల్ అవుతారని సిబ్బంది భయపెడుతున్నారని,కళ్ళలో కారం కొట్టి నందుకు బాలికలు ఎక్కి ఎక్కి ఏడ్చారనీ, సిబ్బంది తీరుపై బాలికలు ప్రశ్నిస్తే బాలికలను భూతులు తిడు తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే శంషాబాద్ మండల పరిధిలోని.పాలమాకులే గురుకుల పాఠశాల బాలికలను పరామర్శించి,గురుకుల పాఠశాలలో వున్న వివిధ రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించి, బాలికలపై విచక్షణ రహితంగా ప్రవర్తించిన సిబ్బందిని వీధుల నుండి రిమువ్ చేయాలని. వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోవాలని. ఆయన అన్నారు,

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం నాడు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల మాజీ రైతు బందు సమన్వయ సమితి అధ్యక్షులు ముంత మల్లయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ,ఎటూరి కురుమయ్య,సీనియర్ నాయకులు అయ్యన్న, కురుమూర్తి గౌడ్, మీసాల రాజశేఖర్,నరేందర్,రాజా వర్ధన్ రెడ్డి,బాలకృష్ణ, మీసాల రాము,రవి,సాయి కృష్ణ, గడ్డమీది రామకృష్ణ, మీసాల శివ, పెబ్బేటి రఘు, మంగ దొడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అతలాకుతలమైన ఎర్రుపాలెం మండలం





అక్షర విజేత ఎర్రుపాలెం:తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న తరుణంలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడిన అల్పపీడన ప్రభావంతో ఎడతెరపిలేని భారీ వర్షాలు కురుస్తున్నందున జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు ఇల్లు కూలిపోయాయి.మండలంలోని అన్ని గ్రామాలు నీటిమయమై రాకపోకలు స్తంభించిపోయి. ఎంపీడీవో బి సురేందర్ శనివారం బనిగండ్లపాడు కట్టలేరు ఉధృతను పరిశీలించారు. అనంతరం బనిగండ్లపాడు,చొప్పకట్లపాలెం పరిసర పంట చేలన్నీ మునిగి చెరువును తలపించేలా రోడ్డు మార్గమంతా వరద ఉధృతితో ప్రవహిస్తున్న తీరును గమనించి వాహనదారులను ,ప్రజలను అప్రమత్తం చేశారు.భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు వహించాలని విద్యుత్ స్తంభాలను తాకరాదని హెచ్చరించారు. మండల తాసిల్దార్ మన్నే ఉష శారద వాతావరణ పరిస్థితులు పై స్పందిస్తూ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో భారీ వర్షాలు పడుతున్నాయి దీని ప్రభావంతో వాగులు, చెరువులు,కాలవలు,రోడ్లుపై వరద ప్రవహిస్తున్నందు ద్విచక్ర వాహనదారులు వాగులు దాటే క్రమంలో వరద ఉధృతికి కొట్టుకుపోయే ప్రమాదాలు ఉన్నందున సాహసాలు చేసి ప్రాణాలమీద తెచ్చుకోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.మండలంలో వివిధ గ్రామాలు జలమయమై ఇళ్లల్లో నీళ్లు చేరి నీటిలోని ప్రజలు నిరీక్షించాల్సిన దుస్థితి ఉన్నందున గ్రామంలో అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులు తక్షణ చర్యలు చేపట్టి ఎప్పటికప్పుడు పరిస్థితులు అంచనా వేస్తూ బాధితులను ఆదుకోవాలని ఆమె ఆదేశించారు

# ప్రభాకర్ భౌతిక పార్థివ దేహం వద్ద నివాళులర్పించిన కటుకూరి

**పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు**



**అక్షర విజేత పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీ స్థిర నివాసి లంజపల్లి ప్రభాకర్. గత కొంతకాలంగా డయాలసిస్ చేయించు కొనుచుప్రభాకర్ మరణించినారని వార్త తెలిసిన వెంటనే .పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు. ప్రభాకర్ పార్థివ దేహానికి పూల దండ వేసి నివాళులు అర్పించి. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చేయపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభాకర్ పాల్వంచ బస్ స్టాండ్ సెంటర్ లో అటోను నడుపుతూ వారి కుటుంబాన్ని పోషించు కొనుచున్నాడు. కుటుంబ యజమాని మరణించిన క్రమములో వారి కుటుంబ సభ్యుల జీవన పరిస్థితి బాధాకరం కావున దయచేసి ప్రభాకర్ సతీమణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు ముందు ముందు విడుదల చేయబోయే సంక్షేమ పథకాలు ఎస్సీ – కార్పోరేషన్ లోన్ గాని లేదా అంబేద్కర్ అభయహస్తం పథకము గాని ఇంక ఏమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రభాకర్ సతీమణికి తప్పక మంజూరు చేయలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కటుకూరి ,వారి కుటుంబ సభ్యులకు. ఆదేవుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అదేవున్ని కొరినరు, ప్రభాకర్ ఆఖాల మరణం బాధకరం వారి కుటుంబానికి తీరని లోటు , ఇటీవలే ప్రభాకర్ సోదరుడు రామక్రిష్ణ మరణించి దశధిన కార్యక్రమము జరగక ముందే అన్న ప్రభాకర్ చనిపోవడం చాలా చాలా బాధాకరమని , కుటుంబ సభ్యులు రామక్రిష్ణ మరణించిన బాధలో తేమూరు కోక ముందే ప్రభాకర్ చనిపోవడం విచారకరం , భాధకారం ఇంట్లో ఇద్దరు సోదరులు చనిపోవటం ఇంక భాధకరమని. పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు అందరికి చెప్పు కోనుచు భాదపడ్డారు,ప్రభాకర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు,

# ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన విజయవంతం

**ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులకు శనివారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ధన్యవాదాలు తెలిపారు. ఎంపి పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం, సింగభూపాలెం, రాఘవపురం, సుజాతనగర్లలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి 50 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరగా వారికీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికినట్లుగా పేర్కొన్నారు. కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రామవరం,గౌతమ్ నగర్, కూలీలైన్, న్యూ గొల్లగూడెంలలో 16, 17, 18, 19, 20, 24వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తన గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లుగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ల మురళి, సుజాతనగర్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండె. హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, ఆకునూరి కనకరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనట్లుగా నాగ సీతారాములు పేర్కొన్నారు.

# భారీ వర్షాలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య



**అక్షర విజేత వీపనగండ్ల::** వీపనగండ్ల మండల కేంద్రంలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇదే కాకుండా అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రాకూడదని వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మాట్లాడుతూ వీపనగండ్ల మండల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్నందున కాలువల ప్రవాహము పెరిగే అవకాశము ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల సంబంధిత అధికారులకు పోలీస్ వారికి సమాచారము ఇవ్వాలని కోరారు. గ్రామాలలో ఉన్న మట్టి ఇళ్లల్లో ఉండకూడదు.ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదని,చిన్న పిల్లలను తల్లిదండ్రులు వర్షభావ పరిస్థితుల వల్ల ఇంటి నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాలలోని ప్రజలు చెరువులు, కుంటలు,కాలువలకు చేపలు పట్టుటకు,వెళ్లకూడదని అన్నారు.భారీ వర్షాల కారణంగా అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరు కూడా బయటకు వెళ్లకూడదని ప్రజలను కోరడం జరిగింది.

# మహిళా సంఘాల్లో జరిగిన అవగతవకలపై విచారణ జరిపించండి

### చారకొండ బాబు ( ఎన్జీవో)



**అక్షర విజేత చిన్నంబావి:** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో శ్రమలక్ష్మి మహిళ సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని ఏపీఎం మద్దిలేటి కి వివరిస్తూ అమ్మాయిపల్లి గ్రామంలోని తేదీ 01-01-2019 సంవత్సరం నుండి తేదీ 30-08-2024 సంవత్సరం వరకు అమ్మాయిపల్లి గ్రామంలో మహిళా సంఘాలకు ఇచ్చిన లోన్ల రుణాల వివరాలు, శ్రీనిధి లోన్ల వివరాలు, మరియు బ్యాంకు లోన్ల వివరాలు, లోన్లకు సంబంధించిన డాక్యుమెంటేషన్, తీర్మానాలు, రికార్డ్స్, పూర్తి సమాచారం ఇవ్వాలని, బ్యాంకు లోన్ల వివరాలు ఏ సంవత్సరం ఎన్ని సంఘాలకు ఎంత లోన్లు ఇచ్చారు, ఎన్ని సంఘాలకు శ్రీనిధి లోన్లు ఇచ్చారు, వాటికి సంబంధించిన తీర్మానాలు రికార్డ్స్ డాక్యుమెంటేషన్ పూర్తి సమాచారం ఇవ్వాలని ఏపిఎం గారికి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం దరఖాస్తు చేయడం జరిగింది. ధనలక్ష్మి మహిళా సంఘంలో జరుగుతున్న శ్రీనిధి లోన్ల లో, బ్యాంకు లోన్ లో, సభ్యుల సంతకాలు తీర్మానాలపై సంఘ సభ్యురాలు అయిన మొలకలపల్లి అక్కమ్మ కొంత అనుమానం వ్యక్తం చేయడంతో ఈ విషయాన్ని ఏటీఎం మద్దిలేటి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. శ్రమలక్ష్మీ మహిళా సంఘం లోని సభ్యులు సమాచారం మేరకు ఆ సంఘంలో జరిగిన అవకతవకలపై పూర్తి సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోగలరని ఏపీఎం మద్దిలేటి కి వివరించడం జరిగింది. ఏపిఎం మద్దిలేటి స్పందిస్తూ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమగ్ర విచారణ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం దరఖాస్తుకు స్పందిస్తూ అడిగిన పూర్తి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# పదేళ్ల పాలనలో పాఠశాలలకు మరుగుదొడ్లు కరువు

### అభివృద్ధి పేరుతో అంతా శిథిలం- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** శిధిలావస్తలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పలు విభాగాలు పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆసుపత్రి అభివృద్ధి, కళాశాల పటిష్టం కోసం కావలసిన నివేదికలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎడతెరిపి లేని వర్షంలో సైతం ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిశనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో గల సమస్యలను గుర్తించారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ఆసుపత్రి సందర్శించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో కురుస్తున్న వర్షపు నీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించే జిల్లా ఆస్పత్రి ఈ తరహాలో ఉంటే ప్రజారోగ్యాన్ని ఏ విధంగా కాపాడగలమని అధికారులను ఆయన ప్రశ్నించారు సత్వరమే ప్రభుత్వాసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారుచేసి తన అందించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారులిబిఅనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారులిబికళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం నూతన మరుగుదొడ్లు నిర్మించిన అవి నిరుపయోగంగా ఉన్నాయని వాటి వలన విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేదని వారు ఎమ్మెల్యే దృష్టికి శ తీసుకొచ్చారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయంలో నివేదికలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే వారికి సూచించారు యు ఆర్ ఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించి నాణ్యవంతైన ఆహారాన్ని విద్యార్థులకు కందించాలనీ వారికి సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారుకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# చందాలు బలవంతంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై జి స్వప్న



**అక్షర విజేత చంద్రుగొండ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చింతకుంట మండలం గణేశ్ ఉత్సవాల పేరుతో ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జి.స్వప్న ఎస్సై ఓ ప్రకటనలో హెచ్చరించారు. భక్తులు దాతృత్వంతో ఇచ్చిన కానుకలను తీసుకోవాలన్నారు. అంతేకానీ, నిర్బంధంగా ఎవరైనా చందాలకు ఒత్తిడి చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మండపాల నిర్వహణకు సంబంధించి స్థానిక పోలీసు అధికారుల ఆధ్వర్యంలో కమిటీల పేర్లను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. శాఖాపరమైన నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. రౌడీషీటర్లకు ముందస్తుగా కౌన్సెలింగ్లు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఉత్సవాల పేరుతో డీజేలు వాడకూడదన్నారు. మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగినా నిర్వాహకులే బాధ్యులని హెచ్చరించారు. ఎవరైనా చందాల విషయంలో బెదిరింపులకు దిగితే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రధానోపాధ్యాయుడిగా ఆయన సేవలు మరువలేనివి

### హెచ్ఎం వీరభద్రం పదవి విరమణ సభలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రధానోపాధ్యాయుడు సేవలు మరువలేనివని టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు పేర్కొన్నారు. సుజాతనగర్ హైస్కూల్ హెచ్ఎం చిట్లూరి వీరభద్రం పదవి విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హెచ్ఎం వీరభద్రంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల్లో సామాజిక చైతన్యం బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయుల నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ఉదాహరణ వీరభద్రం మాస్టారు అని కొనియాడారు. తన సర్వీసులో అందరి మన్ననలు పొందిన వ్యక్తి వీరభద్రం అని వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో ఆయన 100 శాతం విజయం సాధించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి.కరీం పాషా, యల్లంకి చిననర్సింహారావు, బొబ్బల వెంకట్, రేగళ్ళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి : ఎమ్మెల్యే మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి :** ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తినని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలంలోని కిష్టారం జడ్పీహెచ్ఎస్లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూన్న కొండూరి సౌజన్య పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎందరో విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా విశిష్ట పురస్కారాలు అందుకున్న కొండూరు సౌజన్యకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపీని శాలువ తో సత్కరించిన మాజీ శాసనసభ్యుడు డీకే భరత సింహారెడ్డి



**అక్షర విజేత/గద్వాల టౌన్:** కర్నూల్ ప్రస్తుత టిడిపి ఎంపీ పంచలింగాల నాగరాజు ఈరోజు గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో మాజీ శాసనసభ్యులు డీకే భరత సింహారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని శాలువా తో సత్కరించిన డీకే భరత సింహారెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండలవెంకట రాములు,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి,బిజెపి నాయకులు కృష్ణంరాజు ధరూర్ కిష్టన్న రఘు గౌడు తదితరులు ఉన్నారు.

## చిన్నంబావి మండల ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి చంద్రశేఖర్ యాదవ్



**అక్షర విజేత చిన్నంబావి** : చిన్నంబావి మండల పరిధిలోని గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రాకూడదని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ చిన్నంబావి మండల వివిధ గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్నందున కాలువల ప్రవాహము పెరిగే అవకాశము ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల సంబంధిత అధికారులకు పోలీస్ వారికి సమాచారము ఇవ్వాలని కోరారు. గ్రామాలలో ఉన్న మట్టి ఇళ్లల్లో ఉండకూడదు. ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదని, చిన్న పిల్లలను తల్లిదండ్రులు వర్షభావ పరిస్థితుల వల్ల ఇంటి నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు చెరువులు, కుంటలు, కాలువలకు చేపలు పట్టుటకు, వెళ్లకూడదని అన్నారు. భారీ వర్షాల కారణంగా అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరు కూడా బయటకు వెళ్లకూడదని ప్రజలను కోరడం జరిగింది. కృష్ణానది నది పరివాహక ప్రాంతంలోని గడ్డ బసాపూర్, బెక్కెం, గూడెం, పెద్ద మారు, చిన్న మారు, వెల్లటూరు, అయ్యవారిపల్లి, చెల్లెపాడు, కొప్పునూరు, కృష్ణా నది పరివాహక గ్రామాల ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ప్రమాదాలు పొంచి ఉన్న ప్రదేశాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కొండెక్కిన నిత్యవసర ధరలు పాలకులు విఫలం: సిపిఐ




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** నిత్యవసర సరకుల ధరలను అదుపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్ విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రం లోని సిపిఐ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. బియ్యం, పప్పు, నూనెలు, ఎల్లిగడ్డ, ఉల్లిపాయలు, చింతపండు, జొన్నలు, రాగులు, కూరగాయలు ధరలు సామాన్యుడు కొనలేనంతగా పెరిగాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుతవ్వం రేషన్ షాపుల ద్వారా14 రకాలషాపులకాల నిత్యవసరకులను రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసేదనిద్వారాషాపుల ద్వారా పంపిణీ చేసేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటికి పాతరేసిందన్నారు. కేంద్రం చక్కెర, గోధుమలు, బియ్యం జొన్నలు రేషన్ షాప్ ల ద్వారా ఇచ్చేదన్నారు. ఏ ఒక్కసరకు కేంద్రం ఇవ్వటం లేదన్నారు. ఫలితంగా ధరలు పెరిగి సామాన్యులు అల్లాడుతున్న పాలకులు మొద్దు నిద్ర పోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపించేందుకు సిపిఐ జాతీయ కమిటీ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం వద్ద అధిక ధరలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయాలని పిలుపునిచ్చిందన్నారు. తెలంగాణలో రెండవ తేదీన జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద ధర్నాలు జరుగుతాయని నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, పానగల్ మండల కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నైతికతే నిజమైన స్వేచ్ఛ'- స్వేచ్ఛ పేరుతోమోసపోవద్దు

### జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్

**అక్షర విజేత ఖమ్మం:**–'నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ.. అంటే కళ్లెంలేని గుర్రంలా ఇష్టమొచ్చినట్లు జీవించడమా.. లేట్ నైట్ పబ్ కల్చర్.. నచ్చినట్లు ఉండటం.. ఇదే ఇప్పుడు స్వేచ్ఛగా మారిపోయింది. ఎలాంటి హద్దులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఈ మితిమీరిన స్వేచ్ఛ ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నైతికత లేని స్వేచ్ఛ సమాజాన్ని ఎటు తీసుకెళు తుందో నిత్యం జరుగుతున్న ఘటనలే నిదర్శనం. నైతికంగా దిగజార్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ కాదు. స్వేచ్ఛ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా చెప్పొచ్చు స్వేచ్ఛ అనేది నైతికతకు పునాదులు వేయాలే కానీ, అనైతిక కార్యకలాపాలకు కారణం కాకూడదు. నైతిక సరిహద్దులలో ఉండే స్వేచ్ఛ మనిషిక రక్షణ కవచంలా ఉంటుంది. నైతిక పరిధి దాటిన స్వేచ్ఛ ఎన్నో అనార్థాలకు కారణమవుతుంది. మితిమీరిన స్వేచ్ఛతో బ్రతికే వారిపై ఎలాంటి ఆంక్షలు లేవు. వారినెవరూ ప్రశ్నించరు. కానీ నైతిక స్వేచ్ఛపై ఎన్నో ఆంక్షలు పెడుతున్నారు అన్నారు. జిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ప్రజలైనా, సమాజమైన, ప్రభుత్వాలైనా నైతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. యువతను తప్పుదారిపట్టించే అర్ధనగ్న దుస్తులు ధరిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. ఇది అమ్మాయిల స్వేచ్ఛ అని అంతా గొప్పగా చెప్పుకుంటారు. అదే అమ్మాయిలు నైతికంగా, హుందాగా ఉండే హిజాబ్ ధరిస్తే మాత్రం ఎక్కడ లేని అభ్యంతరాలు పుట్టుకొస్తున్నాయి. నైతిక స్వేచ్ఛను పాటించేందుకు సుప్రీంకోర్టు మెట్టెక్కాల్సిన అవసరం ఏర్పడుతుందంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ మాట్లాడుతూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న




మితిమీరిన స్వేచ్ఛ అనర్థాల గురించి రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు. ముఖ్యంగా మన సొసైటీలో స్త్రీలు, అమ్మాయిలు, యువతులు స్వేచ్ఛ, సమానత్వం పేరుతో మోసపోతున్నారు. స్త్రీలను డబ్బు సంపాదించే యంత్రంగా, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునే సాధనంగా వాడుకుంటున్నారు. సమాజంలో ప్రబలుతున్న జాడ్యాలను అడ్డుకోవాలంటే స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న దాడుల్ని అడ్డుకోవాలి అన్నారు. ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ మాట్లాడుతూ క్యాంపెయిన్ లో భాగంగా నైతిక విలువలతో కూడిన స్వేచ్ఛ గురించి అవగాహన కల్పించడానికి మహిళలకు మరియు కాలేజీ విద్యార్థినిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు, నైతిక స్వేచ్ఛ గురించి, స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న మోసాల గురించి కరపత్రాల ద్వారా వివరిస్తామని, నైతిక విలువల్ని ప్రోత్సహించే పలు వీడియో సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. విద్యావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాగృతి ఉద్యమం లోగో ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాంపెయిన్లో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, విద్యార్థినిలు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సమీనా, నుసరత్, హాజీర సదఫ్, నాజియా తబస్సు , ఫర్జానా , నసీమా, జహీరా నూర్జహాన్ ఆరిఫా, ఫాతిమా పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా ప్రజలకు రెడ్ అలర్ట్

**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడమైనది. కావున ప్రజలు ఎవ్వరు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని , ఏమైనా



సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 9100901605 కి సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.